## అధ్యాయము 5

# పాపపరిహారార్థ బలులు (కొనసాగింపు) మరియు అపరాధ పరిహారార్థబలి

లేవీయకాండము 5:1-13, 4:1లో ప్రారంభమైన "పాపపరిహారార్థబలి" యొక్క చర్చను కొనసాగిస్తుంది. 5వ అధ్యాయము యొక్క ఈ భాగము ఒక పాపపరిహారార్థబలి అవసరమైన పాపములకు సంబంధించి దేవుని యొక్క సూచనలను ఇస్తుంది. ఆయన నియమములు నిరుపేద ప్రజలకు తక్కువ ఖరీదైన అర్పణలను వారి పాపపరిహారార్థబలులకు మంజూరు చేశాడు. మిగిలిన అధ్యాయము, 5:14-19, 6:1-7లో ముగించబడిన ఒక అంశము "అపరాధ పరిహారార్థబలి" యొక్క చర్చను ప్రారంభిస్తుంది.

### ఒక పాపపరిహారార్థబలి అవసరమైన పాపములు (5:1-6)

**[1]ఒకడు ఒట్టుపెట్టుకొనినవాడై తాను చూచినదాని గూర్చిగాని తనకు
తెలిసినదానిగూర్చిగాని సాక్షియైయుండి దాని తెలియచేయక పాపము చేసినయెడల
అతడు తన దోషశిక్షను భరించును. [2]మరియు నొకడు ఏ అపవిత్ర వస్తువునైనను
ముట్టినయెడల, అది అపవిత్రమృగ కళేబరమేగాని అపవిత్రపశు కళేబరమేగాని
అపవిత్రమైన ప్రాకెడు జంతువు కళేబరమేగాని అది అపవిత్రమని తనకు తెలియక
పోయినను అతడు అపవిత్రుడై అపరాధియగును. [3]మనుష్యులకు తగులు అపవిత్రతలలో
ఏదైనను ఒకనికి తెలియకుండ అంటినయెడల, అనగా ఒకనికి అపవిత్రత కలిగినయెడల
ఆ సంగతి తెలిసిన తరువాత వాడు అపరాధియగును. [4]మరియు కీడైనను మేలైనను,
మనుష్యులు వ్యర్థముగ ఒట్టుపెట్టుకొని చేసెదమని పలుకు మాటలలో మరి దేనినైనను
యోచింపక చేసెదమని పలుకు మాటలలో మరి దేనినైనను యోచింపక చేసెదనని
యొకడు పెదవులతో వ్యర్థముగా ఒట్టుపెట్టుకొనిన యెడల, అది తెలిసిన తరువాత వాడు
అపరాధియగును. [5]కాబట్టి అతడు వాటిలో ఏవిషయమందైనను అపరాధియగునప్పుడు
ఆ విషయమందే తాను చేసిన పాపమును ఒప్పుకొని [6]తాను చేసిన పాపవిషయమై
యెహోవా సన్నిధికి మందలోనుండి ఆడు గొర్రెపిల్లనేగాని ఆడు మేకపిల్లనే గాని**

**పాపపరిహారార్థబలిగా అర్పింపవలెను. అతనికి పాపక్షమాపణ కలుగునట్లు యాజకుడు అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయును.**

**వచనములు 1-4.** ఒక పాపపరిహారార్థ బలికి అవసరమైనవి మూడు సందర్భాలు గుర్తించబడినవి. మొదటిది, ఒక విషయము యొక్క సత్యము అతనికి తెలిసినప్పుడు **ఒట్టుపెట్టుకొను** బదులుగా, **ఒక సాక్షి** గా ఉండుటకు విఫలమవవచ్చు (5:1). "ఒట్టుపెట్టుకొనుట" అక్షరాల "ఒక ప్రమాణం యొక్క స్వరం." ఒక "ఒట్టు" అలాచేయని వారు శపింపబడుదురు అనే అవగాహనతో, సత్యము చెప్పుటకు ఒక ప్రమాణ బాధ్యత. ఆ వచనము, ఏదేమైన ప్రయత్నించిన ఒక విషయం గూర్చి సత్యము తెలిసికొనినప్పుడు, అతడు ఒక సాక్షిగా స్వచ్ఛందముగా ఉండాలి అని చెప్పుచున్నది. ఒకవేళ అతడు ఉండకపోతే, లేక అలాచేయుటకు మరచిపోయి లేక నిర్లక్ష్యముగా ఉంటె **అతడు తన దోషశిక్షను భరించును.**

రెండవది, ఒక వ్యక్తి **అపవిత్రమైన** దేనినైనను ముట్టిన తరువాత అతడు **అపవిత్రుడుగా** ఉండిపోతాడు (5:2, 3). బహుశ ఈ సందర్భములో తప్పు-చేయుట యొక్క గొప్ప అవగాహన తెలియకుండ పాపి అపవిత్రుడాయెనని మరియు అందువలన సరియైన ఆచారములు పాటించుటకు నిర్లక్ష్యము చేసెనని ఊహించవచ్చు. మరియొక అవకాశం అతడు అతని యొక్క **అపవిత్రత** తెలిసిన గాని ఆ ఆచారాలను పాటించుట మరచిపోవుట. ఒకవేళ ఇదే సందర్భమైతే, అప్పుడు ఈ ప్రకరణ అపవిత్రమైనదానిని ముట్టుకొనుట దానికదే పాపము కాదు గాని, అయినప్పటికీ ఒకరిని ఆచార ప్రకారం అపవిత్రం చేసినది. "పాపము" ఆచార అపవిత్రతను తొలగించుటకు అవసరమైన దేనినైనను చేయుట ఒకరు మరచి లేక నిర్లక్ష్యం చేసినప్పుడు చిత్రములోనికి ప్రవేశించినది.

మూడవది, ఒకరు అతని ప్రమాణం పరిపూర్ణము చేసికొనుటకు కాకుండ **యోచింపక . . . కీడైనను మేలైనను చేయుటకు** (5:4). "కీడైనను మేలైనను చేయుటకు" ఒట్టుపెట్టుకొనుట ఒకరు చేయుదనని ప్రమాణం చేసిన దేనినైనను సూచిస్తుంది. దాని అర్థము "దేనినైన చేయుటకు ఒక ప్రమాణం చేయుట." ఎవరైన త్వరితముగ ఒక ఒట్టుపెట్టుకొని గాని తరువాత అతడు దానిని చేసెనని మరచిపోయి దానిని పరిపూర్ణము చేయకపోతే అతడు ఈ పాపమునకు **అపరాధియగును.** కొందరు వ్యాఖ్యాతలు యోచింపక మత్తులో చేసిన ఒక ఒట్టును జతచేయుదురు. ఖచ్చితముగా, మత్తులోనున్న ఒకరు ప్రమాణాలతో కలిపి, ప్రకటనలు చేసి, అతడు మత్తులో కాకపోతే చేయడు.

ఈ నేరాలు అనేక విషయములలో ఉమ్మడిగా యున్నాయి. అవి అన్నియు "ఉద్దేశపూర్వకం గాని" పాపములు అనే శీర్షిక క్రిందకు వస్తాయి. రెండవ సందర్భములో, పాపి అపవిత్రమైన దేనినైన ముట్టుకొన్నాడనే వాస్తవము **అతనికి తెలియకపోవును** (5:2, 3). అలాగే, యోచింపక **ఒక ఒట్టుతో** ప్రమాణం అనుకోకుండ అని సూచిస్తుంది; మరియు వాక్యము ఒట్టుపెట్టి దానితో పాపము చేసినయెడల **అతనికి తెలియకపోవును** (5:4). ఒక సాక్షిగా ఉండుటకు విఫలమగుట ఇష్టపూర్వకము అన్నట్లు కనబడుతుంది; గాని ఈ సందర్భంలో ఓటమి చేర్చబడియున్నందు వలన, అది పాపము క్షణిక

బలహీనతలో ఉందని, అది దానిని అనుకోకుండ కూడ చేస్తుంది.

**వచనము 5.** ఇంకా, ఈ పరిస్థితులు పాపి అతని తప్పులను **ఒప్పుకొనుట** అవసరం. ఈ ధర్మశాస్త్రము క్రింద క్షమాపణ అవసరమైన వ్యక్తి, "*ఒకవేళ నేను పాపము చేసినయెడల, నేను క్షమించబడవచ్చు*" అని చెప్పుటకు అనుమతించబడడు. అతడు అందరి ముందు తాను **పాపము చేసెనని** ఒప్పుకొనాలి.

**వచనము 6.** చివరిగా, క్షమించబడుటకు, వారికి, **ఒక పాపపరిహారార్థబలి** అవసరము. ఈ వచనం ప్రకారం, క్షమాపణ కోరుకొను వ్యక్తి, **మందలోనుండి ఆడు గొర్రెపిల్లనే గాని ఆడు మేకపిల్లనే గాని** అర్పణకు అర్పించుట అవసరం. బహుశ, చేయవలసిన ఆచారం ఇతర పాపపరిహారార్థబలులు అర్పించునప్పటి వలె ఉండవచ్చు.

మోషే ధర్మశాస్త్రములో కొన్ని ఇలాంటి ఆజ్ఞలను మనము చదివినప్పుడు, అలాంటి ఆజ్ఞలు అదేవిధమైన పరిస్థితులకు అన్వయించ గలిగిన, నమూనాలు, లేక ఉదాహరణలుగా పనిచేయునని మనము జ్ఞాపకముంచుకొనాలి. అందువలన, ఈ ఉదాహరణల నుండి మనము ఒకరి యొక్క పౌర లేక మతపర బాధ్యత చేయడం విఫలమగుట ఒక పాపము అని, అపవిత్రత నుండి పవిత్రమగుటకు సంబంధించిన ఆచారాలను మరచిపోవుట లేక నిర్లక్ష్యము చేయుట ఒక పాపము, మరియు ఒక ఒట్టును పరిపూర్ణం చేయటకు లేక ఒక ప్రమాణమును పాటించుటకు విఫలమగుట ఒక పాపము అని ముగించవచ్చు. మరియొక మాటలలో, ఈ ఆజ్ఞలు ఇశ్రాయేలీయుడు అతని సామాజిక బాధ్యతను నెరవేర్చుటకు, అతని వ్యక్తిగత ఆచార పవిత్రత కలిగియుండుటకు, అతని వ్యక్తిగత స్వతంత్రత కాపాడుకొనుటకు అవసరము. ఈ మూడు స్థలాలలో దేనిలోనైన విఫలమగుట ఒక పాపము దానికి ఒక పాపపరిహారార్థబలి అవసరము.

## బీద ప్రజల కొరకు పాప పరిహారార్థ బలులు: పక్షులు (5:7-10)

**7 అతడు గొర్రెపిల్లను తేజాలనియెడల, అతడు పాపియగునట్లు తాను చేసిన అపరాధ విషయమై రెండు తెల్ల గువ్వలనేగాని రెండు పావురపు పిల్లలనేగాని పాపపరిహారార్థబలిగా ఒకదానిని దహనబలిగా ఒకదానిని యెహోవా సన్నిధికి తీసికొనిరావలెను. 8 అతడు యాజకుని యొద్దకు వాటిని తెచ్చిన తరువాత అతడు, పాపపరిహారార్థమైనదానిని మొదట నర్పించి, దాని మెడనుండి దాని తలను నులమవలెను గాని దాని నూడదీయకూడదు. 9 అతడు పాపపరిహారార్థబలి పశురక్తములో కొంచెము బలిపీఠము ప్రక్కను ప్రోక్షింపవలెను. దాని రక్తశేషమును బలిపీఠము అడుగున పిండవలెను. అది పాపపరిహారార్థబలి. 10 విధిచొప్పున రెండవదానిని దహనబలిగా అర్పింపవలెను. అతడు చేసిన పాపము విషయమై యాజకుడు అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును.**

యెహోవా యొక్క అవసరతలు తరువాతి అనేక వచనములు వారి అతిక్రమముల కొరకు అతిబీద ప్రజల కొరకు దానిని సాధ్యము చేసినది.

**వచనము 7.** ఈ వచనము అర్పణను ఒక **అపరాధ అర్పణ** క్రింద పరిగణించుటను

సూచిస్తు, వాక్య భాగం ఇంకా పాపపరిహారార్థబలుల గూర్చి మాటలాడుట గూర్చి కొద్దిగా అనుమానము ఉండవచ్చు. ఈ పేరాలో, వారి పాప పరిహారార్థబలులు చేయుటకు ఒక గొర్రె లేక మేక కన్న తక్కువ ఖరీదైన దానిని బీదల కొరకు అందించుట మనము చూస్తాము. వాక్యము **గొర్రెపిల్లను తేజాలని యెడల**[1] అని వ్యక్తులను గూర్చి మాటలాడుచున్నది మరియు బదులుగా వారు **రెండు తెల్ల గువ్వలానే గాని రెండు పావురపు పిల్లలనేగాని** తీసికొనిరావాలి. ఒకటి **ఒక పాపపరిహారార్థ బలి వలె**, మరియు మరియొకటి **ఒక దహనబలి వలె** పనిచేస్తుంది.

**వచనములు 8-10.** ఇతర అర్పణల వలె, యాజకుడు అప్పుడు బలి అర్పణ ఆచారం చేస్తాడు. అతడు ఆ పక్షిని వధించి దానిని ఒక పాపపరిహారార్థబలిగా దాని తలను నులమవలెను గాని నూదదీయకూడదు (5:8). అతడు రక్తములో కొంచెము బలిపీఠము ప్రక్కన ప్రోక్షించాలి, అప్పుడు రక్తశేషమును బలిపీఠము అడుగున పిండవలెను (5:9). పక్షి యొక్క కళేబరము గూర్చి ఏమియు చెప్పబడనందు వలన, అది యాజకుల చేత భుజింపబడుటకు సాధ్యపడవచ్చు. రెండవది దహనబలిగా అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము అర్పించాలి (5:10) - అనగా, ముందుగా ఇవ్వబడిన ఆజ్ఞల ప్రకారం. దహనబలి బలిపీఠముపై పూర్తిగా దహింపబడిన తరువాత, యాజకులు రెండవ పక్షిది దేనినైన తినియుండకూడదు.[2]

## మరింత పేద ప్రజల కొరకు పాపపరిహారార్థబలులు: గోధుమపిండి (5:11-13)

**11రెండు తెల్ల గువ్వలైనను రెండు పావురపు పిల్లలైనను తనకు దొరకనియెడల పాపముచేసినవాడు తూమెడు గోధుమపిండిలో పదియవవంతును పాపపరిహారార్థబలి రూపముగా తేవలెను. అది పాపపరిహారార్థబలి గనుక దానిమీద నూనెపోయవలదు. సాంబ్రాణి దానిమీద ఉంచవలదు. 12అతడు యాజకునియొద్దకు దానిని తెచ్చిన తరువాత యాజకుడు జ్ఞాపకార్థముగా దానిలో పిడికెడు తీసి యెహోవాకు అర్పించు హోమద్రవ్యముల రీతిగా బలిపీఠముమీద దానిని దహింపవలెను. అది పాపపరిహారార్థబలి. 13పై చెప్పినవాటిలో దేని విషయమైనను పాపము చేసినవాని నిమిత్తము యాజకుడు ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును. దాని శేషము నైవేద్యశేషమువలె యాజకునిదగును.**

తరువాత విభాగములో నున్న సూచనలు 5:7-10 వలె అదే ఆలోచన విధముగా కొనసాగుతుంది. ఊహ ఏమిటంటే కొందరు ఇశ్రాయేలీయులు వారి పాపములకు అర్పించుటకు రెండు పక్షులను కూడ కొనుగోలు చేయలనంత పేదవారు అయివుండవచ్చు.

**వచనములు 11-13.** కడు బీదవారు కూడ[3] వారి పాపముల కొరకు ప్రాయశ్చిత్తము చేయుటకు ఒక **అర్పణ** చేయుట నుండి మినహాయించబడరు. అయితే, వారు, **రెండు తెల్ల గువ్వలనైనను రెండు పావురపు పిల్లలైనను** దానికన్నా తక్కువ ఖరీదైన దానిని

తీసికొనివచ్చుటకు అనుమతించబడతారు. వారు ఒక పశువు లేక పక్షులకు బదులుగా **గోధుమ పిండి** తీసికోనిరావచ్చు. అలాంటి ఒక అర్పణ **తూమెడులో పదియవవంతును** కలిగియుంటుంది. ఒక తూమెడు ఒక బుషెల్ నకు సమానమని అంచనావేయబడినది, అందువలన ఒక తూమెడు యొక్క పదియవ భాగము దాదాపు బుషెల్ యొక్క పదియవ భాగము అని లేకపోతే బహుశ దాదాపు నాలుగు పింట్స్.[4] స్పష్టముగా, ఈ అర్పణ ఒక గొర్రె లేక ఒక జత పక్షుల కన్నా తక్కువ ఖరీదుగా ఉంటుంది.

అర్పణ "నైవేద్యము" అర్పించు విధముగానే యాజకత్వ విధానములో అర్పించాలి, కాకపోతే **నూనె** లేక **సాంబ్రాణి** కలపకూడదు, వండకూడదు (5:11). అయితే, నైవేద్యము వలె, ఒక **జ్ఞాపకార్థముగా పిడికెడు** దహనబలి యొక్క **బలిపీఠము మీద ఉంచి యెహోవాకు అర్పించు హోమద్రవ్యముల రీతిగ** దహింపవలెను (5:12). మరియొక మాటలలో, ఇతర పాపపరిహారార్థబలుల యొక్క పశు అర్పణలతో పాటుగా అది దహింపబడాలి. అప్పుడు మిగిలినది పక్షుల అర్పణకు సంబంధించి చెప్పబడనిది గోధుమ పిండి అర్పణ సందర్భములో చెప్పబడినది: **యాజకుడు** బలిపీఠము మీద దహింపబడని భాగము తినవచ్చు (5:13).

పాపపరిహారార్థబలి యొక్క చర్చ 5వ అధ్యాయము నుండి 6వ అధ్యాయమునకు కొనసాగింపబడినది. (బైబిలు రాయబడిన చాల కాలము తరువాత అధ్యాయ విభాగములు జతచేయబడినవి.) 5:1-13లో పాతకునికి కొన్ని రకాల పాపముల కొరకు ఇశ్రాయేలీయులు క్షమాపణ కోరాలని చెప్పబడినది. 6:24-30లో అదనపు సూచనలు యాజకులకు వారు వ్యక్తిగత పాప పరిహారార్థ బలి యొక్క శేషముతో ఏమి చేయాలో చెప్పబడినది.

## పాపపరిహారార్థ బలి యొక్క ప్రాముఖ్యత

ఒక భావనలో, ఇశ్రాయేలు యొక్క మతములో "పాపపరిహారార్థబలి" ఒక నూతన అభివృద్ధి. "దహనబలులు" ఆదికాండములో ప్రస్తావించబడినప్పటికీ, "పాపపరిహారార్థ బలులు" నిర్గమకాండము వరకు, సీనాయి పర్వతముపై మోషేకు ధర్మశాస్త్రము ఇచ్చిన తరువాత వరకు పరిచయం చేయబడలేదు (నిర్గమ. 29:14, 36; 30:10).

మోషే యొక్క ధర్మశాస్త్రము ఇవ్వబడక ముందు, పాపముల కొరకు ప్రాయశ్చిత్తము కొరకు దహనబలులు ఉపయోగించబడేవి. ఉదాహరణకు, యోబు, తన పిల్లల కొరకు "దహన బలులను" అర్పించాడు ఎందుకనగా, అతడు, వారు "పాపముచేసి తమ హృదయములలో దేవుని దూషించిరేమో" అని చెప్పాడు (యోబు 1:5).[5]

ఒకవేళ దహన బలి ఇప్పటికే పాపము కొరకు అర్పణగా పనిచేస్తే, దేవుడు ఒక వేరే విధమైన అర్పణను ఎందుకు ఆరంభిస్తాడు - పాపపరిహారార్థబలి - అదే విధమైన ఉద్దేశము కొరకా? అనేక జవాబులు సాధ్యము.

పర్ణశాలలో ఆరాధన ఆరంభము అప్పటికే ఇశ్రాయేలీయులు పాలుపంచుకొనియున్న ఆరాధన కార్యకలాపాల యొక్క ఒక క్రమబద్ధీకరణ కొరకు అష్టముగా పిలువబడినది. దేవుడు తన ప్రజలతో ఒక నిబంధన చేశాడు. ఆయన సూచనపై, ప్రత్యక్షపు గుడారమును ఆయనను ఆరాధించుటకు ఒక కేంద్రముగా

నిర్మించారు. ఇప్పుడు వారు ఆ ప్రత్యక్షపు గుడారమును వాడుటలో ఒక సముదాయ నియమములు వారు అనుసరించుటకు అవసరము. అర్థముచేసికొనబడినది మాటలలో పెట్టవలసిన అవసరమున్నది; అవ్యక్తపరచబడేది స్పష్టముచేయబడాలి. దహనబలుల మధ్య చేయబడిన వ్యత్యాసాలు ప్రాధమికంగా కృతజ్ఞతఅర్పణ లేక బాధ్యత వ్యక్తము చేయుటకు మరియు క్షమాపణ పొందాలను వారికి ఉపయోగించబడినది.

ఇంకా, పాత ధర్మశాస్త్రము క్రొత్త నిబంధన యొక్క ఒక "ఛాయ" కాబట్టి (కొలొస్స. 2:17; హెబ్రీ. 8:5; 10:1), క్రీస్తు యొక్క మరణము ఒక "పాపపరిహారార్ధబలి" అర్థముగా రాబోవు తరములుకు మరింత స్పష్టము చేయుటకు దేవుడు పాపపరిహారార్ధబలిని ఆరంభించాడు. సమయము యొక్క బంధకముల చేత బంధింపబడిన మనలాంటి వారికి; దానిని ఊహించుట కష్టము; గాని దేవుడు పాపపరిహారార్ధబలిని లోకము రక్షణలో క్రీస్తు యొక్క పాత్రను అర్థముచేసికొనునట్లు సిద్ధపరచుటకు సహాయం చేయుటకు ఆరంభించాడు.

పాపపరిహారార్ధబాలి యొక్క అత్యంత ప్రాముఖ్య లక్షణము క్షమాపణ యొక్క దాని వర్తమానము. ఈ అంశమునకు బైబిలు సంబంధ కథ సమయానికి మానవుని యొక్క పాపము మరియు మానవుని పాపముల యొక్క సమస్యలను పరిష్కరించుటకు ద్వని యొక్క ప్రణాళిక వివరించబడినది. ఇక్కడ, చివరన, రక్షణ కొరకు ఆకలిగొనియున్న ఒక మానవుడు "అతడు క్షమించబడును" అనే సంతోష పదములను కనుగొనవచ్చు (4:20, 26, 31, 35).

పాపపరిహారార్ధబలికి సంబంధించి, ప్రజలకు అవసరమైన క్షమాపణ ఒక దయగల దేవుని నుండి అందుబాటులో నుండి ఆత్మీయంగా జీవించుట అని వాక్యము చెప్పుచున్నది! ఈ అంశము పైన మిగిలిన బైబిలు అంతయు విశదీకరించబడినది.

## అపరాధ పరిహారార్థ బలికి సంబంధించి ధర్మశాస్త్రము యొక్క ఆధారము

## (5:14)

**14 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను . . .**

5వ అధ్యాయము యొక్క చివరి రెండు పేరాలు అర్పణలకు సంబంధించి ఈ నియమముల యొక్క ఆధారమునకు ఒక ప్రాముఖ్యమైన మూలముగా పరిచయం చేయబడినది.

**వచనము 14. మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను** అనే సూత్రము, ఈ విభాగము ఒక క్రొత్త అంశమును పరిచయం చేయుచున్నట్లు సూచిస్తుంది. 5:14-6:7లో చర్చించబడిన, ఆ నూతన అంశము అపరాధ పరిహారార్థబలి.

"అపరాధ పరిహారార్థబలి" అనేది హెబ్రీ אָשָׁם ( 'అషేమ్) యొక్క అనువాదము. అనేక ఆంగ్ల అనువాదాలు ఈ పదమును "అపరాధ పరిహారార్థబలి" అని సూచించుచుండగా (NASB; NRSV; NIV; NAB; NJPSV; ESV), ఇతర అనువాదాలు "అతిక్రమణ బలి" అనే పదములను (KJV; NKJV) లేక "పరిహార-బలి" (REB) అని వాడినవి. NJB

"పరిహారము యొక్క ఒక బలి," అని కలిగియుండగా, CEV "విషయములను సరిచేయుటకు ఒక అర్పణ" అని కలిగియున్నది. ఆ పదము "అపరాధము," "నష్టపరిహారం," "అపరాధ పరిహారార్థబలి," లేక "ప్రాయశ్చిత్త అర్పణ, పరిహారము"[6] అని అర్థమివ్వవచ్చు.

అపరాధ పరిహారార్థ బలులు రెండు విధములైన పాపముల కొరకు నియమింపబడ్డాయి అని ఈ వాక్యము సూచిస్తుంది. (1) దేవుని యొక్క పరిశుద్ధమైనవాటి విషయములో చేసిన లేదా యెహోవా ఆజ్ఞలను మీరినప్పుడు (5:15-19) ఈ అర్పణలు అవసరమైయున్నాయి, మరియు (2) వేరొకరి ఆస్తిని తీసుకొన్నప్పుడు చేసిన పాపములకు (6:1-7) క్షమాపణ కలుగుటకు ఈ అర్పణలు అవసరమైయున్నాయి. కాగా, "అతిక్రమ" లేదా "అపరాధ బలి" యొక్క విశిష్టమైన లక్షణమేమనగా ప్రాయశ్చిత్తము లేదా పరిహారము ఉన్న పాపములకు, అంటే జరిమానాను చెల్లించవలసిన అవసరమున్న పాపముల కొరకు ఈ బలులను వాడేవారు. ఒక శబ్దకోశము ప్రకారము, "దేవునికి లేదా మానవునికి వ్యతిరేకముగా చేయబడిన పొరపాట్లు, అంటే అంచనా వేయబడి జరిమానా ద్వారా తీర్చబడగలిగే పాపముల కొరకు ఈ బలులను అర్పించేవారు" అని తెలుస్తుంది.

## దేవునికి పరిశుద్ధమైనవాటి విషయములో చేసిన పాపములకు అపరాధ పరిహార్థబలులు (5:15, 16)

**15ఒకడు యెహోవాకు పరిశుద్ధమైన వాటి విషయములో పొరబాటున పాపముచేసినయెడల తాను చేసిన అపరాధమునకు నీవు ఏర్పరచు వెల చొప్పున పరిశుద్ధమైన తులముల విలువగల నిర్దోషమైన పొట్టేలును మందలోనుండి అపరాధ పరిహారార్థబలిగా యెహోవాయొద్దకు వాడు తీసికొని రావలెను. 16పరిశుద్ధమైనదాని విషయములో తాను చేసిన పాపమువలని నష్టము నిచ్చుకొని దానితో అయిదవవంతు యాజకునికియ్యవలెను. ఆ యాజకుడు అపరాధపరిహారార్థబలియగు పొట్టేలువలన అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును.**

దేవుని సందేశములోని ఈ విభాగములో చర్చించబడిన అపరాధ పరిహారార్థబలి విషయమైన రెండువిధములైన పాపములలో మొదటిది దేవునికి "పరిశుద్ధమైన వాటి విషయములో" చేసే పాపముగా ఉంది.

**వచనము 15.** దేవునికి **పరిశుద్ధమైన వాటి విషయములో** చేయబడిన పాపములకు **నిర్దోషమైన పొట్టేలు అపరాధ పరిహారార్థ బలిగా** కావాల్సి ఉంది. Gordon J. Wenham అను రచయిత ప్రకారముగా, "పరిశుద్ధమైన" వాటిని "పవిత్రమైన ఆస్తి"గా అనువదించవచ్చు మరియు "మానవునిచే దేవునికి ప్రతిష్ఠించబడిన ఏ విషయము"తోనైనా దీనిని సరితూల్చవచ్చు (27వ అధ్యాయము చూడండి), అంటే యాజకులకు చేసే బలులతో సహా.[8]

నిర్దోషమైన ఈ పొట్టేలు యాజకులు నిర్ణయించిన ప్రకారము కొంత వెలగలిగి

ఉండవలసియుంది. NASB అనువాదము ప్రకారము ఈ పొట్టేలు [యాజకులు] **ఏర్పరచు వెల చొప్పున పరిశుద్ధమైన తులముల విలువ**గలిగి ఉండాలి. NIV అనువదించు విధముగా ఈ పొట్టేలు "తులములలో సరైన విలువగలదిగా" ఉండాలి అనేది ఇక్కడి ఆలోచన. "పరిశుద్ధ తులము" అనగా ఒక తూకము యొక్క కొలత (బహుశ ఈ తూకము ప్రత్యక్షగుడారములో ఉంచబడి ఉంటుంది) మరియు ఆ నాడు ప్రయోగములో ఉన్న ఇతర తులములతో ఇది వ్యత్యాసమైనదిగా ఉండి ఉంటుంది.

నిజముగా ఒక పొట్టేలును అర్పించకుండా ఆ పొట్టేలునకు సరిపడు మూల్యాన్ని చెల్లించాలి అనుకొనే వారికి సులువుగా ఉండటానికి ఈ వివరము ఇక్కడ జతచేయబడిఉంటుంది.[9] ఈ బలిని గూర్చి Jacob Milgrom "*వెండికి సరిపడు తూగే ఒక బలి పరిహారము*"గా పరిగణించాడు.[10] CEV అనువాదములో ఈ క్రిందివిధమైన అనువాదము/వివరణ ఇవ్వబడింది: "ఏ దోషములేని ఒక పొట్టేలునైనా నీవు అర్పించాలి లేదా యాజకులు ఉపయోగించే అధికారిక నాణెముల మూల్యముతో దాని వెల చెల్లించాలి." పొట్టేలు (అంటే ఒక ఆడ మేక లేదా గొఱ్ఱె కంటే అధిక విలువజేసే జంతువు) అవసరత ఉన్నదని అంటే అట్టి ఒక పాపము - అంటే దేవుని "పరిశుద్ధమైన వాటి విషయము"లో చేసే పాపము - పాపపరిహారార్థబలిని ఆహ్వానించే సాధారణ పాపముకంటే మరింత తీవ్రమైన పాపముగా పరిగణించబడినదని సూచిస్తుంది.

ఈ వాక్యభాగము ఎటువంటి పాపమును గూర్చి మాట్లాడుతుంది? మూడు సత్యముల ద్వారా ఈ పాపము యొక్క గుణమును తెలుసుకొనవచ్చు: (1) ఆ పాపమును చేసినవాడు **అపరాధము** చేసినవాడుగా ఉన్నాడు. (2) ఆ పాపమును చేసినవాడు **పొరపాటున** దానిని చేసాడు - అంటే ఇష్టపూర్వకముగానే యెహోవాకు "వేరొక అగ్ని"ని అర్పించిన అబీహు నాదాబుల పాపము వంటి పాపము కాదు (10:1, 2). (3) ఒక విధముగా, ఈ పాపము అనేది ఒక అపరాధముతో కూడుకొన్నది మరియు దానికి పరిహారము అవసరమైయున్నది. ఇక్కడి పాపమును వ్యాఖ్యాతలు సాధారణంగా దేవునికి సంబంధించిన విషయములతో సరిగా వ్యవహరించకపోవడం వలన కలిగినదిగా, అంటే దేవునికి ఒకరు ఇవ్వవలసిన దానిని ఇవ్వకుండా ఉన్నటువంటి క్రియలు - దశమభాగములు మరియు ప్రథమ ఫలముల వంటివి - కలిగినదిగా చెప్తారు.

అట్టి పాపము ఎలా అగుపడుతుంది? "అపరాధము" అనే పదము ఆ పాపి దేవుని ఆజ్ఞ విషయములో అపరాధిగా తీర్చబడ్డాడు అని తెలుపుతుంది; ఒక విధముగా, "పరిశుద్ధమైన వాటి విషయములో" అతడు దేవుని యొక్క ఆజ్ఞను మీరాడు. అయినప్పటికీ, వాడు పొరపాటున అలా చేసాడు; అంటే వాడు యథార్థముగానే పొరపాటు చేసియుండవచ్చు, లేదా దేవుడు కోరినదానిని చేయుట మర్చిపోయి తాత్కాలికముగా అలక్ష్యము చేసి ఉండవచ్చు.

ఒక ఇశ్రాయేలీయుడు దేవుని "పరిశుద్ధమైన వాటి విషయములో" అనేక విధములలో పాపములను చేయగలడు. తన కోతలో నుండి ప్రథమఫలములను యాజకుల ప్రయోజనార్థమై అర్పణగా తేవడం మరచిపోవచ్చు. యాజకులకు నియమింపబడిన ఆహారమును అశ్రద్ధగా తినవచ్చు (22:14 చూడండి). యెహోవాకు ఏదైనా ఇస్తాను అని ప్రమాణము చేసికొని - అంటే ఇల్లు లేదా ఆస్తిలో భాగము - తరువాత ఇవ్వడంలో నిర్లక్ష్యము చేసిఉండవచ్చు.

**వచనము 16.** అప్పుడు అతడు ఏమి చేయాలి? మొదటిగా, తన అలక్ష్యమునకు పరిహారము లేదా **నష్టము నిచ్చు**కోవాలి. ఇది జరిగించాలంటే, దేవుని ప్రతినిధులైన యాజకులకు యెహోవాకు ఇవ్వకుండా ఉంచేసిన వస్తువుల మూల్యమును అంటే ప్రథమఫలముల మూల్యాన్ని, లేదా అనుకోనివిధముగా ఒకవేళ యాజకుల ఆహారము తింటే దాని మూల్యము, లేదా ఇస్తానని ఒప్పుకొనిన వస్తువు యొక్క మూల్యమును, వీటితోబాటు **అయిదవవంతు** లేదా ఇరువది శాతము ఇవ్వాలి.

అప్పుడు ఆ పాపి **అపరాధపరిహారార్థబలి** అర్పించాలి, ఒక **పొట్టేలు**ను ఇవ్వాలి. **యాజకుడు** ఆ పొట్టేలును వధించి ఆ అపరాధి కోసరము **ప్రాయశ్చిత్తము** చేస్తాడు. అపరాధపరిహారార్థబలిని ఎలా అర్పించాలి అనే విషయముపై ఎటువంటి వివరణ కూడా ఈ వాక్యభాగములో ఇవ్వలేదు. అపరాధపరిహారార్థబలిని అర్పించవలసిన పద్ధతి 7:1-7లో కనుగొంటాము. సాధారణంగా, ఇతర పాపపరిహారార్థబలి విషయములో పాటించే అదే ఆచారమును పాటించాలి, పొట్టేలు యొక్క క్రొవ్వును బలిపీఠముపై దహించి మిగిలిన అపరాధ పరిహారార్థబలి యాజకుడు తినవచ్చు.

## ప్రాయశ్చిత్తము అవసరమగు ఇతర పాపముల కొరకైన అపరాధ పరిహారార్థబలి (5:17-19)

**[17]చేయకూడదని యెహోవా ఆజ్ఞాపించినవాటిలో దేనినైనను చేసి ఒకడు పాపియైనయెడల అది పొరబాటున జరిగినను అతడు అపరాధియై తన దోషమునకు శిక్ష భరించును. [18]కావున నీవు ఏర్పరచిన వెలచొప్పున మందలో నుండి నిర్దోషమైన పొట్టేలును అపరాధపరిహారార్థబలిగా అతడు యాజకునియొద్దకు తీసికొనిరావలెను. అతడు తెలియకయే పొరబాటున చేసిన తప్పునుగూర్చి యాజకుడు అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును. [19]అది అపరాధపరిహారార్థబలి. అతడు యెహోవాకు విరోధముగా అపరాధము చేసినది వాస్తవము.**

అపరాధపరిహారార్థబలి అవసరమున్న మరొక విధమైన పాపమును గూర్చి యెహోవా వివరించడం కొనసాగించాడు.

**వచనములు 17-19.** ఈ వచనములలో మాట్లాడబడిన వచనములు ధర్మశాస్త్రమందు **యెహోవా** చేయకూడదని ఆజ్ఞాపించినవాటిని గూర్చిన పాపమును గూర్చి మాట్లాడబడింది. దీనిని మించి, పాపము చేసిన వాడు **పొరపాటున** చేసాడు అని వాక్యము చెప్తుంది (5:17); కాని అతడు దానిని **తెలియకయే** మరియు **పొరపాటున** జరిగించాడు (5:18). ఆ సమయములో దానిని గూర్చి తెలియక పొరపాటున చేసినప్పటికీ, అతడు అయినను **అపరాధిగానే** ఉన్నాడు మరియు శిక్షార్హుడు అని వాక్యము చెప్తుంది (5:19).

క్షమించబడుటకు, అతడు అపరాధపరిహారార్థబలిని అర్పించాలి: మరొకసారి, **నిర్దోషమైన పొట్టేలు** (5:18) అర్పించాలి. ఈ అర్పణముతో యాజకుడు ప్రాయశ్చిత్తము చేసిన తరువాత, ఆ పాపి క్షమించబడతాడు. 7:1-7లో ఇవ్వబడిన

నిర్దేశములకనుగుణంగా ఈ పొట్టేలు అర్పించబడాలి.

ప్రాయశ్చిత్తమును గూర్చిన ప్రస్తావన ఇక్కడ చేయబడలేదు. కాగా, ఈ పాపమునకు అర్పించునటువంటి అర్పణను **అపరాధపరిహార్థబలిగా** పరిగణించడం (5:18, 19) ఎలా? 5:17-19 అను ఈ వాక్యభాగము మునుపటి పేరా యొక్క విషయమును అనగా, దేవునికి మరియు దేవుని "పరిశుద్ధమైనవాటికి" విరోధముగా చేసిన పాపముల విషయమును కొనసాగిస్తుంది అని భావించడం ద్వారా ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది.

ఈ పాపమునకు మరియు 5:15, 16లో ఇవ్వబడిన పాపమునకు మధ్యగల విభేదాలు ఏమి? ఈ పాపము విషయములో, పాపికి తను చేసినది పొరపాటు అని తెలియకపోయినప్పటికీ, అతడు యెహోవాకు విరోధముగా పాపము చేసాడు అని ఒప్పించబడతాడు. అతను ఆ పాపమును చేసినప్పుడు "తెలియకే" చేసాడు, అంటే "తెలియకయే" చేసాడు. ఒక ప్రత్యేకమైన పాపమును అసలు అతను చేసాడా లేదా అనేది కూడా అతనికి తెలియకపోవచ్చు. ఏదో ఒకటి - అంటే మనసాక్షి గుచ్చుకోవడమో, మానసిక లేదా ఆత్మీయమైన గలిబిలో, లేదా దేవుని "పరిశుద్ధమైనవాటి విషయము"లో చేసిన పాపము వలననే ఈ దురదృష్టము జరుగుతుంది అని అనిపించే భావనో - అతను అపరాధము చేసాడు అని నమ్మేట్టు చేసింది. తెలియని ఈ పాపముతో గూర్చి లేదా అపరాధ భావనతో వ్యవహరించడానికి అతడు ఒక అపరాధ పరిహారార్థబలిని అర్పించవచ్చు. అతని ఫలానా పాపము తెలియదు గనుక, అతడు ప్రాయశ్చిత్తము చేయలేడు.[11]

## అపరాధ పరిహారార్థబలి యొక్క ప్రాముఖ్యత

అపరాధ పరిహారార్థబలులు అనేవి పాపపరిహారార్థ బలుల ఉద్ఘాటనను తెలుపుతుండగా, ఒక సందేశాన్ని కూడా జతపరుస్తున్నాయి: తన పాపమునకు ప్రాయశ్చిత్తము జరిపించబడాలి అంటే, అసలు సాధ్యమైతే, అతడు ఎవరికీ విరోధముగానైతే పాపము చేసాడో అది దేవుడైనా మానవుడైనా వారికి పరిహారమును చెల్లించాలి.

పర్యావసానముగా, మోషే ధర్మశాస్త్రము క్రింద పాపమును తొలగించడం అంటే కేవలము బలిని అర్పించడం మాత్రమే కాదు. పాపము యొక్క ఒప్పుకోలును (5:5) మరియు పాపమునకు ప్రాయశ్చిత్తమును కూడా (5:16) ఇది కోరుతుంది. క్షమాపణకు కేవలము సరియైన ఆచారములు మాత్రమే కాక, సరియైన ఆత్మీయ భావాలు మరియు క్రియలు కూడా ఉండాలి. అపరాధ పరిహారార్థబలి యొక్క ఈ లక్షణముపై Jacob Milgrom ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించాడు:

> మొదటి పరిశీలనలో [అపరాధ పరిహారార్థబలి] అనేది దేవుని ఆస్తికి విరోధముగా అంటే తన పరిశుద్ధ వస్తువులకు లేదా తన నామమునకు విరోధముగా చేసిన పొరపాటులకు పరిమితమైనట్లుగా అనిపిస్తుంది. అయినప్పటికీ, ఇది విశాలమైన వేదాంత పరిణామాలను కూడా ప్రతిబింబిస్తుంది. *āšām* అనే ["ప్రాయశ్చిత్తము, ప్రాయశ్చిత్తము, అర్పణ"] నామవాచకము, *'āšām* ["అపరాధభావము

కలిగియుండు"] అనే క్రియావాచకమునకు సమీప పదము. ఈ పదము ఈ బలిలో (5:17, 23, 26 [MT]) మరియు పరిశుద్ధపరచు బలి [అంటే పాపపరిహారార్థ బలి]లో కూడా ఎక్కువగా వాడబడింది (4:13, 22, 27; 5:4, 5). ఈ సత్యము నైతికమైన పరిణామాలకు దారితీస్తుంది. బలి ద్వారా ప్రాయశ్చిత్తము చేయడం అనేది రెండు విషయాలపై ఆధారపడి ఉంటుంది: ఆరాధికుని యొక్క పశ్చాత్తాప భావన (*'āšām* అనే క్రియావాచకము) మరియు తన పొరపాటును సరిదిద్దుకొనుటకు మానవునికి లేదా దేవునికి తెచ్చే పరిహారము (*'āšām* అనే క్రియావాచాకము).[12]

"అపరాధభావన" అవసరమవ్వడం అంటే పాత నిబంధన క్రింద పాపక్షమాపణ అనేది కేవలము ఒక ఆచారము వలన మాత్రమే జరిగేది కాదు అని చెప్పడం; అది యాంత్రికమో లేదా స్వయంచాలికమో కాదు. కానీ, మానవుడు హృదయములో బాగుగా బాధించి పరిహారమును కోరునప్పుడు దేవుడు కృపతో స్పందించే స్పందన, పాప పరిహారార్థబలిని లేదా అపరాధ పరిహారార్థబలిని పశ్చాత్తాపముతో, ఒప్పుకోలుతో మరియు పరిహారముతో ఆ బలులను అర్పిస్తూ చేపట్టే ఒక విన్నపము.

## పాపపరిహారార్థబలి మరియు అపరాధ పరిహారార్థ బలికి గల వ్యత్యాసములు

తోచక చదివే చదువరికైనా లేదా శ్రద్ధగా చదివే విద్యార్థికైనా, లేవీయకాండములోని ఈ భాగమును గూర్చి ఆలోచించేటప్పుడు మదిలో వచ్చే ప్రశ్నలలో మొదటిది, "పాపపరిహారార్థబలికి మరియు అపరాధ పరిహారార్థబలికి మధ్యగల వ్యత్యాసములు ఏవి?" ఈ ప్రశ్నకు వివిధమైన పండితులు పలువిధాలుగా స్పందించారు అంటే పెద్దగా ఆశ్చర్యపడనవసరములేదు. R. K. Harrison మాట్లాడుతూ అపరాధ పరిహారార్థబలికి మరియు పాప పరిహారార్థబలికి మధ్యగల వ్యత్యాసము "చాల అస్పష్టముగా ఉంది, కాని [పాప పరిహార్థబలి] అనేది ఎక్కువ శాతము దేవునికి విరోధముగా చేసిన పాపములను సూచించేదిగా ఉండగా [అపరాధ పరిహారార్థబలి] మాత్రము సాధారణంగా సమాజములో చేసే అతిక్రమణలను సూచించేదిగా ఉంది" అని వ్యాఖ్యానించాడు.[13] John W. Walton ఈ రెండిటి మధ్యగల వ్యత్యాసములను గూర్చి వివరిస్తూ పాప పరిహార్థబలి అనునది "పరిశుభ్రత అనేది అవసరమగు [ఒక] పరిస్థితికి సంబంధించినదిగా ఉంది . . . పరిశుద్ధమైన ఒక దాని విషయములో లేదా బాహ్యమైన ఒక అపరాధము ఉన్న చోట చోటుచేసుకొనే బలి."[14] పాప పరిహారార్థబలి అనునది "దేవునికి విరోధముగా చేసిన పాపములకు చేసే ప్రాయశ్చిత్తము," కాగా అపరాధ పరిహారార్థబలి మాత్రము "ప్రాయశ్చిత్తార్థమే, కాని పునారావాసమునకు మరియు పరిహారానికి కేటాయించబడినవిగా ఉండి," అలాగే "సాధారణంగా పరిశుద్ధమైన వాటి విషయములో జరిగిన అపవిత్రతను మరియు సమాజ లక్షణమైన అతిక్రమణలను [వ్యవహరించేవి]గా ఉన్నాయి" అని Bill T. Arnold మరియు Bryan T. Beyer అభిప్రాయపడ్డారు.[15]

ఈ రెండిటికి మధ్యగల వ్యత్యాసమును ధృవీకరించాలని ఒకరు ప్రయత్నించినప్పుడు, అతడు గమనించే మొదటి విషయము ఈ రెండు ఒకేలా

ఉన్నాయనే విషయమే. నిజానికి, ఈ రెండు పదములు కొన్ని పర్యాయములలో పర్యాయపదాలుగా కూడా ప్రయోగించబడినవి. ఉదాహరణకు, లేవీయకాండము 5:6లో చూస్తే, "తాను చేసిన పాపవిషయమై యెహోవా సన్నిధికి మందలోనుండి ఆడు గొఱ్ఱెపిల్లనేగాని ఆడు మేకపిల్లనే గాని పాపపరిహారార్థబలిగా అర్పింపవలెను" అని చదువుతాము;[16] మరియు 7:7లో "పాపపరిహారార్థబలిని గూర్చిగాని అపరాధపరిహారార్థబలిని గూర్చిగాని విధి యొక్కటే" అని చదువుతాము. ఇంకా, ఈ రెండు విధములైన బలులను నిర్వహించే నియమములు కూడా ఒకే విధముగా ఉన్నాయి. ఈ రెంటికి మధ్యగల వ్యత్యాసములలో ఒకటి ఏదనగా "అపరాధ పరిహారార్థబలి" అనేది "దేవుని పరిశుద్ధమైన వాటి విషయములో చేసిన" పాపము నిమిత్తము అర్పించబడాలి (5:15), అంటే దేవాలయమునకు వ్యతిరేకముగా లేదా యాజకులకు వ్యతిరేకముగా చేయబడిన పాపములను పరిహరించుకొనుటకు గాను అపరాధ పరిహారార్థబలి అర్పించబడవలసినదిగా ఉంది. (అపరాధ పరిహారార్థబలి అర్పించబడుటకు ఇది ఒకటే సందర్భము కాదు.) అయినప్పటికీ, అత్యంత గమనార్హమైన వ్యత్యాసము ఏమంటే అపరాధ పరిహారార్థ అర్పణను గూర్చి చిన్న విభాగంలో చెప్పబడిన పాపాలు పూర్తిగా పరిహారం చెల్లించవలసిన పాపాలే (5:15, 16; 6:4, 5 చూడండి). నిజానికి, అపరాధ పరిహారార్థబలి "ప్రాయశ్చిత్త బలిగా" కూడా కొన్నిసార్లు ప్రస్తావించబడింది.

ఈ రెంటికి మధ్యగల వ్యత్యాసములను గూర్చి చర్చించే పరిష్కారములలో శ్రేష్ఠమైనది అపరాధ పరిహారార్థబలి అనేది పాప పరిహారార్థబలిలో ఒక "ఉపభాగము,"[17] ఇది ప్రాయశ్చిత్తము అవసరమగు పాపములకు అన్వయింపబడునదిగా ఉంది. ఇదే నిజమైతే, అప్పుడు "అపరాధ పరిహారార్థబలులు" అన్నీ "పాప పరిహారార్థబలులు"గా పరిగణింపబడవచ్చు, కాని నిజానికైతే దీనికి వ్యతిరేకము అవాస్తవము.

## అన్వయింపు

### ఒకరి సామర్థ్యము ప్రకారము (5:1-13)

2 కొరింథీయులకు 8:12లో "మొదట ఒకడు సిద్ధమైన మనస్సు కలిగియుంటే శక్తికి మించి కాదు గాని కలిమి కొలదియే యిచ్చినది ప్రీతికరమవును" అని పౌలు వారిని ప్రోత్సహించాడు. మోషే ధర్మశాస్త్రము పరిధిలో దేవుడు ఆజ్ఞాపించిన కొన్ని విధములైన బలుల విషయములో కూడా దేవుడు ఇటువంటి మాటనే చెప్పినట్లుగా ఉన్నాడు. తమ తమ ఆర్థికమైన పరిస్థితులపై ఆధారపడి, పాప పరిహారార్థబలులుగా పలువిధములైన బలులను తెచ్చుటకు ప్రజలను అనుమతించాడు.

ఆ విధముగా చేయగల సామర్థ్యము ఉన్న వారు తమ తమ పాప పరిహార్థబలుల నిమిత్తము ఆడు గొఱ్ఱెపిల్లనేగాని ఆడు మేకపిల్లనే తేవలసియున్నారు. గొఱ్ఱెపిల్లనేగాని మేకపిల్లనేగాని తేలేనివారు, రెండు గువ్వలను తేవచ్చును. రెండు గువ్వలనైనను తేలేనివారుంటే, మంచిదైన పిండిని తేవచ్చును. ఈ మూడు నేపథ్యములలో దేనిలోనైనా, తన నిర్దేశముల ప్రకారముగా బలులు అర్పించబడినయెడల దేవుడు

సంతృప్తి చెందుతాడు. సుస్పష్టముగా, ఒకరు చేయగలిగినంతలో చేసినప్పుడు దేవుడు అభినందించాడు. గొఱ్ఱెపిల్లను అర్పించగల స్తోమత ఉన్న ఒకరు కేవలము పిండిని మాత్రమే అర్పించినట్లయితే దేవుడు అట్టి అర్పణను అంగీకరించి ఉండడు అని మనము భావించవచ్చు.

పలువిధములైన ప్రజల నుండి వివిధమైన పాప పరిహారార్థబలుల విషయములో దేవుడు సంతృప్తి చెందాడు అనడమంటే మూడు సత్యాలను సూచిస్తుంది.

1. *ధర్మశాస్త్రము యొక్క మంచితనము.* దాని ఆధీనములో ఉండువారి సామర్థ్యములను పరిగణనలోనికి తీసుకొనే ఒక ధర్మశాస్త్రము మంచి ధర్మశాస్త్రము.

2. *పాపం యొక్క తీవ్రత.* అత్యంత బీదదయైనవాడు ఒక జంతువును లేదా గువ్వను అర్పించలేని స్థితిలో ఉంటే, తన పాపము నిమిత్తము అతడు వేరొకటి ఇవ్వవలసినవాడిగా ఉన్నాడు - అదే, బాగుచేయబడిన పిండి. ప్రాయశ్చిత్తమును స్వీకరించుటకు పాపులు ఏదో కొంత చేయవలసి ఉంది; దారిద్ర్యత ఉన్నంత మాత్రాన వారు ఏమియు అర్పించకుండా వెళ్ళుటకు వీలు లేదు.

3. *దేవుని భిన్నమైన ఆకాంక్షలు.* తమ సామర్థ్యతలకు అనుగుణంగా మానవులనుండి దేవుడు కోరే వాటిలో తేడా ఉంటుంది. ఎవడికి ఎక్కువ ఇవ్వబడుతుందో, ఎక్కువ తీయజూడబడుతుంది (లూకా 12:48 చూడండి). తక్కువగా ఉన్నవాని నుండి కూడా వాడు ప్రభువు కొరకు ఏమి ఇవ్వగలడో ఏమి చేయగలడో అనేది ఆశించబడుతుంది.

## మారుమనస్సులో నష్టపరిహారం చెల్లించుట కూడా ఉంటుంది (5:14-6:7)

5:14-6:17లో ఉన్న అపరాధ పరిహారార్థబలి ఆరాధికుని నుండి పరిహారమును కోరుతుంది. ఇదే విధముగా, నేటికాలములో ఒకరు మారుమనస్సు పొందియుంటే, అతడు లేదా ఆమె చేసిన ఆ పాపముల నిమిత్తము సాధ్యమగునంత వరకు ప్రాయశ్చిత్తమును జరిగించాలి. ఒకనికి విరోధముగా మరొకరు పాపము చేసినప్పుడు అట్టివారు ఎదుటివారికి ప్రాయశ్చిత్తము చేయాలి అని మోషే ధర్మశాస్త్రము కోరుతుంది, మరియు బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటిస్తూ, "మారుమనస్సుకు తగిన ఫలము ఫలించుడి" అని చెప్పాడు (మత్తయి 3:8). దేవుని క్షమాపణను వెదకే క్రమములో క్రైస్తవులు ఏ మాత్రము వెనుకంజ వేయకూడదు. ఇదే ఆలోచనను R. Laird Harris ఈ క్రింది విధముగా వివరించాడు:

> నష్టము కలిగించే ఏ పాపములోనైనా, పూర్తి పరిహారము చేయాలి. క్షమాపణ అనేది మనము చేసిన నష్టాన్ని మరచిపోవులాగున మాత్రమే చేయదు కాని మారుమనస్సు మరియు ఒప్పుకోలు ద్వారా చేయబడిన ఆ తప్పిదమును సరిచేయవలసినట్లుగా మనలను కోరుతుంది. క్షమాపణ అనేది ఉచితమే అన్నంత మాత్రాన బాధ్యత వహించవలసిన అవసరత లేదు అని కాదు.[18]

ఏదైనా దొంగిలించి అపరాధ భావముతో కొట్టబడుతున్న క్రైస్తవుడు ఆ దొంగతనమునకు మారుమనస్సు ద్వారా (అపొ. 8:22), ఒప్పుకోవడం (1 యోహాను

1:9), మరియు దేవుని నుండి క్షమాపణను కోరడం (అపొ. 8:22) ద్వారా క్షమింపబడగలుగుతాడు. కాగా, వాడు దొంగిలించిన దానిని వానితోనే ఉంచుకోలేడు! వాడు దానిని తిరిగి ఇచ్చేయాలి మరియు అవసరమైన పరిహారము ఏమైనా ఉంటే అది కూడా చేయవలసి ఉంటుంది.

కొన్నిసార్లు పాపమునకు ప్రాయశ్చిత్తము చేయడం చాలా కష్టం. దొంగతనమును గూర్చిన ఉదాహరణనే కొనసాగించాలంటే, దొంగిలింపబడిన వస్తువు ఆ వ్యక్తి వద్ద లేకుంటే, లేదా ఆ వస్తువు ఇకను ఎంతమాత్రము విలువైనది కాకుంటే? ఒకవేళ ఆ వస్తువును ఎవరినుండి దొంగిలించాడో ఆ వ్యక్తి బ్రతికి ఉండకపోతే? పాతనిబంధన నియమములు కొన్ని దిక్సూచిలను ఇస్తున్నాయి. ఒకవేళ దొంగిలింపబడిన వస్తువు పోతే, దాని విలువను బట్టి ఆ దొంగ సమానమగు డబ్బును కట్టవచ్చు (దీనితో జరిమానా కూడా). ఆ వస్తువు యొక్క యజమాని బ్రతికి లేకపోతే, తన వారసులకు ఆ విలువను చెల్లించవచ్చు. తాను చేసిన పాపమునకు నిజముగా అపరాధభావన ఉన్న క్రైస్తవుడు ఆ పాపములకు వీలైనంత వరకు పరిహారమును చెల్లించుటకు ప్రయత్నాలు చేయాలి అని నిజమైన పశ్చాత్తాపము కోరుతుంది.

## యేసుక్రీస్తు, మన అపరాధ పరిహారార్థబలి (5:14-6:7)

యెషయా 53:10లో రాబోతువున్న మెస్సీయను ప్రవక్త ఈ క్రింది పదములతో వివరించాడు:

> అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను ఆయన అతనికి వ్యాధి కలుగజేసెను. అతడు తన్నుతానే అపరాధపరిహారార్థబలిచేయగా అతని సంతానము చూచును. అతడు దీర్ఘాయుష్మంతుడగును, యెహోవా ఉద్దేశము అతనివలన సఫలమగును.

యేసుక్రీస్తు ఈ వాక్యభాగమును నెరవేర్చాడు (అపొ. 8:26-40 చూడండి). మన "అపరాధ పరిహారార్థబలిగా," మనందరి పాపముల నిమిత్తము - అనగా అవి దేవునికి విరోధమైన పాపములైనా లేదా మానవులకు విరోధమైన పాపములైనా - ప్రాయశ్చిత్తము చేసి చేసిన పొరపాటు మొత్తము సరియగునట్లు చేసాడు.

వాస్తవమే, క్రీస్తు మనకు అపరాధ పరిహారార్థబలిగా ఉండాలంటే, మనము కూడా ఏదైనా చేయాలి - పాత నిబంధన క్రింద ఇశ్రాయేలీయులు చేసిన విధముగానే. ఉదాహరణకు, ధర్మశాస్త్రము క్రింద ఉన్నవారివలెనే మనము పాపముల విషయమై మారుమనస్సుపొంది (అపొ. 17:30) ఆ పాపముల కొరకు పరిహారం చెల్లించాలి. నేడు, విశ్వాసము మరియు విధేయతలో మనము యేసువైపు తిరగాలి (మార్కు 16:16; అపొ. 2:38). మనమిలా చేసినప్పుడు, మనము క్షమించబడతాము - గొఱ్ఱెల రక్తము వలన కాదు గాని, మన పరిపూర్ణ అపరాధ పరిహారార్థబలియైన యేసుక్రీస్తు యొక్క రక్తము (బలి) కున్న శక్తి ద్వారా మనము క్షమింపబడతాము. పాత నిబంధన విధానములో "మేకల యొక్కయు గొఱ్ఱెల యొక్కయు రక్తము"నకు శుభ్రపరచే శక్తి ఉంటే, "క్రీస్తు యొక్క రక్తము నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు

మీ మనస్సాక్షిని ఎంత యెక్కువగా శుద్ధిచేయును?" (హెబ్రీ. 9:13, 14).

## అపరాధ పరిహారార్థబలి: "ప్రభువా, నేను పాపము చేసాను" (5:14-6:7)

అయిదు బలులలో ఆఖరు బలిని గూర్చి సీనాయి పర్వతము వద్ద దేవుడు మోషేకు చేసిన నిర్దేశములను మనము చూద్దాం. మనము చాలా పోలికలు చూసాము కానీ ఈ బలులలో అనేకమైన వ్యత్యాసములను కూడా చూసాము. ఆజ్ఞాపించబడిన అయిదవ బలి, అపరాధ పరిహారార్థబలిలో కూడా ఇదే నిజము. పాప పరిహారార్థబలి క్రమములోనే ఇది పడుతున్నప్పటికీ, కొన్ని ప్రత్యేకమైన వ్యత్యాసములను చూడవచ్చు.

*విశిష్టమైన లక్షణములు.* మొదటి వ్యత్యాసము "అతిక్రమణ" అనే అంశాన్ని గూర్చినది. KJV అనువాదములో అపరాధ పరిహారార్థబలి "అతిక్రమణ పరిహారార్థబలి"గా చెప్పబడింది. "అతిక్రమించడం" అంటే ఒక నిర్దేశిత స్థలము లేదా సరిహద్దును దాటుట. ఈ నేపథ్యంలో, ఇశ్రాయేలీయులు జీవించు నిమిత్తము మోషే యొక్క ధర్మశాస్త్రము కొన్ని సరిహద్దులను ఏర్పరచింది. ధర్మశాస్త్రము క్రింద, ఈ అర్పణను గూర్చిన నియమములలో రెండు అపరాధముల విధాలు ఉన్నాయి. ఒకటి "యెహోవా పరిశుద్ధమైన వాటి విషయములో" చేసే అతిక్రమణ. ఈ అపరాధములలో దశమభాగమును దుర్వినియోగపరచుకోవడం, తినకూడని బల్యర్పణ మాంసమును తినడం, లేదా ఒక విధముగా చూస్తే యెహోవాకు నియమింపబడిన వస్తువులను దుర్వినియోగపరచడం వంటివి ఉన్నాయి. మరొకటి ఏమనగా ఇరుగుపొరుగు వారి విషయములో చేసే అతిక్రమణ, అంటే వేరొకరి వస్తువులను ఉంచేసుకోవడం లేదా దుర్వినియోగపరచుకోవడం లేదా ఒకరి పొరుగువానికి చెందిన దానిని నాశనము చేయడం వంటివి. ఈ రెండు సందర్భములలో కూడా, బలి అనేది తప్పనిసరి. ధర్మశాస్త్రము కేటాయించిన సరిహద్దులను మీరడం అంటే అతిక్రమణ చేసినట్లే అవుతున్నప్పటికీ, NASB ప్రయోగిస్తున్న "అపరాధ పరిహారార్థబలి" అనే పదమే ఇక్కడ సరియగు పదముగా అనిపిస్తుంది.

ఒకవేళ పాపము అజ్ఞానములో చేయబడినట్లయితే, అది పాపము చేసినవారిని వదిలివేయడం లేదు ఎందుకంటే ఈ క్రింది విధమైన చట్టం ఇవ్వబడింది:

> . . . చేయకూడదని యెహోవా ఆజ్ఞాపించినవాటిలో దేనినైనను చేసి ఒకడు పాపియైనయెడల అది పొరబాటున జరిగినను అతడు అపరాధియై తన దోషమునకు శిక్ష భరించును. కావున నీవు ఏర్పరచిన వెలచొప్పున మందలో నుండి నిర్దోషమైన పొట్టేలును అపరాధపరిహారార్థబలిగా అతడు యాజకునియొద్దకు తీసికొనిరావలెను. అతడు తెలియకయే పొరబాటున చేసిన తప్పును గూర్చి యాజకుడు అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును. అది అపరాధపరిహారార్థబలి. అతడు యెహోవాకు విరోధముగా అపరాధము చేసినది వాస్తవము (5:17-19).

ప్రాముఖ్యమైన విషయమునకు ఉద్ఘాటన ఉంది: మానవుడు దేని విషయములో పాపము చేస్తున్నాడో దేవుడే నిర్ణయించాడు, కాని మానవుడు తనంతట తాను నిర్ణయించలేడు!

అపరాధము అనేది సూచనప్రాయమైన అపరాధము కాదు కాని వాస్తవికమైన అపరాధము. చేయబడిన బలి ద్వారా ఆ అపరాధము గుర్తింపబడుతుంది. “యెహోవాకు పరిశుద్ధమైన వాటి విషయములో” చేసిన పాపమునకు మరియు తన పొరుగువానిపై ఒకరు చేసిన పాపమునకు చేసే బలిలో వ్యత్యాసము ఉన్నప్పటికీ కూడా, ఆ అపరాధము విషయములో ఎలా వ్యవహరించాలో ధర్మశాస్త్రము ద్వారా దానిని నిర్ణయించేవాడు దేవుడే.

సర్వశక్తుడైన దేవునికి విరోధముగా పాపం చేస్తున్న ప్రజలను ఒప్పించడం నేడు సువార్తను ప్రకటించే గొప్ప సవాళ్లలో ఒకటి. పరిశుద్ధ గ్రంథము దేవుని గ్రంథము మరియు దేవునికి విరోధముగా మానవుడు ఎక్కడ పరిధులను దాటి అతిక్రమించాడో అది చెప్తుంది. లౌకికమైన మనస్తత్వ శాస్త్ర కాలములో, వాస్తవమైన అపరాధమును పట్టించుకోనవసరము లేదు అని మానవుడు మోసముతో నమ్మింపబడుతున్నాడు. ఒక అపరాధమును తల్లిదండ్రులపై, సమాజముపై మరియు ఇతర నేరస్థులపై వేయవచ్చు అని చాలామంది అంటుంటారు గాని తన సొంత ఆలోచనలకు మరియు క్రియలకు సదరు వ్యక్తే బాధ్యుడు అని చెప్పడం నిరోధిస్తుంటారు. ఇది దేవుని యొక్క ఆలోచనకు సమూల వ్యక్తిరేకతలో నిలుస్తుంది. పౌలు మాట్లాడుతూ ఈ విధంగా అన్నాడు,

> . . . యూదులేమి గ్రీసుదేశస్థులేమి అందరును పాపమునకు లోనైయున్నారని యింతకుముందు దోషారోపణ చేసియున్నాము. ఇందునుగూర్చి వ్రాయబడినదేమనగా నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు గ్రహించువాడెవడును లేడు దేవుని వెదకువాడెవడును లేడు అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి. మేలుచేయువాడు లేడు, ఒక్కడైనను లేడు.. . . అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా. 3:9-12, 23).

మానవునిలో వాస్తవికమైన అపరాధము ఉంది, మరియు “శుభవార్త” నిజముగానే శుభవార్త అగుటకు ముందు మనము ఆ బాధ్యతను ఎదుర్కోవాలి.

మానవుని అపరాధమును ప్రకటించగల ఈ సవాలుతోనే కూడుకొన్న మరొక అంశము దైవచిత్తానుసారమైన దుఃఖము. నేటికాలములో ఆత్మీయంగా ప్రమాదకరమైన మరొక విషయము సువార్త ప్రకటన సమయములో అభావార్థకమైనది ఏదియు చెప్పకూడదనే అంశము. నిజమైన అపరాధము అనేది ఎన్నటికిని బయలుపరచబడకపొతే సువార్తకు ప్రజలు ఎప్పుడైనా ఎలా స్పందించగలరు? పాపము వలని అపరాధమును గుర్తించినప్పుడు, అది “దైవచిత్తానుసారమైన దుఃఖము”ను కలిగిస్తుంది అని పరిశుద్ధ గ్రంథము చెప్తుంది (2 కొరింథీ. 7:11). పెంతెకొస్తు పండుగ దినమున పేతురు చేసిన ప్రసంగములో, యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమును గూర్చిన సువార్తను ఆయన ప్రకటిస్తున్నాడు. అయినప్పటికీ కూడా, ఆ ప్రకటనకు శ్రోతలు స్పందించాలి అంటే, కొన్ని అభావార్థకమైన విషయాలను, అనగా మొదటి స్థానములో యేసును సిలువ వేయడంలో తమ వ్యక్తిగత బాధ్యత వంటి విషయాలను, పేతురు వారికి బోధించవలసి ఉండింది. ఆయన మాట్లాడుతుండగా, పశ్చాత్తప్త హృదయముతో అక్కడున్న వారిలో కొందరు, “అయ్యలారా, మేమేమి చేయాలి?” అని

అడిగారు (అపొ. 2:37). తమ జీవితములను భారభరితము చేస్తున్న ఆ పాపము అనే అపరాధభావనను తొలగించుకొనే విధానమును గూర్చిన శుభవార్తను అప్పుడు పేతురు పంచుకొనగలిగాడు. యేసుక్రీస్తు మరణ, సమాధి మరియు పునరుత్థానములోనికి వారు బాప్తిస్మము పొందడం ద్వారా తమ పాపములు కడుగబడి, వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మను దేవుడు ఆ సమయములో పంపగలడు (అపొ. 2:38). యేసుక్రీస్తును గూర్చిన శుభవార్తా ప్రకటనలో భాగము ఆయన ఎందుకు రావలసి వచ్చినది మరియు ఎందుకు మానవుడు మిక్కిలిగా దేవుని అవసరతలో ఉన్నాడు అనే చెడ్డ వార్తను కూడా చెప్పడం. పాపము ఈ లోకములోనికి వచ్చింది; మరియు పాపము ద్వారా మరణము (రోమా. 5:12). పాపము అపరాధ భావనను పుట్టిస్తుంది, మరియు ఈ అపరాధమును యేసుక్రీస్తు రక్తము ద్వారా మాత్రమే సరిచేయగలము.

అర్పణలలో మరొక వ్యత్యాసము ఏదంటే అపరాధులను దేవుడు ఉత్తరవాదులుగా చేయడం మాత్రమే కాక, ఆ అపరాధమును తొలగించుకొనుటకు ఏమి అవసరమైయున్నదో కూడా నిర్దేశించాడు. ఆ పాపమును తొలగించుటకు అవసరమగు విషయమును దేవుడు నిర్దేశించాడు అనే సత్యములో చాలా గొప్ప ఉద్దేశాలు ఉన్నాయి. రక్తపు బలులను కోరడమునకు ఇవ్వబడిన ఈ ఉద్దేశములలో ఒకదానిని అతిక్రమణ యొక్క లక్షణమునకు ఆరాధికుని యొక్క మనసాక్షిని పిలవడంలో చూడవచ్చు. అది కేవలము "యెహోవాకు పరిశుద్ధమైన వాటి విషయములో" (5:15) చేయబడిన అతిక్రమణ మాత్రమే కాదు గాని అది పాపము కూడా, సార్వభౌమ తత్వముగా, రాజుగా, సృష్టికర్తగా ఆయనపై చేస్తున్న అతిక్రమణ క్రిందకు వస్తుంది. ఈ అపరాధముల విషయములో ఆరాధికుడు ఎన్నటికీ దృష్టిని కోల్పోకూడదు. సహజత్వములోనే, అవన్నియు దేవుని లక్షణమునకు వ్యతిరేకములు. అవసరమైయున్న బలులు కూడా ఆరాధికుడు చెల్లించవలసిన పరిహారము యొక్క లక్షణాన్ని మనసుకు తెస్తుంది - ఈ సందర్భములో "నిర్దోషమైన పొట్టేలు" (6:6). ఏలయనగా హెబ్రీయులలో మాత్రమేగాక, వారి తరువాత చరిత్రలో అరబులు మరియు రోమీయులు కూడా గొఱ్ఱెల మందలను, ప్రాముఖ్యంగా పొట్టేళ్లను, ప్రత్యేకముగా కప్పమును చెల్లించేటప్పుడు తమ అప్పులను కట్టడానికి వీటిని మాధ్యమముగా ప్రయోగించారు.[19] 2 రాజులు 3:4లో, మోయాబు రాజు ఇశ్రాయేలు రాజునకు "లక్ష గొఱ్ఱెపిల్లలను బొచ్చుగల లక్ష గొఱ్ఱెపొట్టేళ్లను" ఇచ్చాడు అని చదువుతాము. ఇది పన్నుగా చెల్లించబడింది. తరువాత, ప్రవక్తయైన యెషయా మోయాబునకు యెహోవా అందించిన మాటను తెలుపుతూ ఈ విధంగా అన్నాడు: "అరణ్యపు తట్టుననున్న సెలనుండి దేశము నేలువానికి తగిన గొఱ్ఱెపిల్లలను కప్పముగా సీయోనుకుమార్తె పర్వతమునకు పంపుడి" (యెషయా 16:1). పొట్టేలు కొనబడి యాజకుని వద్దకు తేబడినప్పుడు, అపరాధులైనవారు తమ పాపములను ఒప్పుకోగా పాప పరిహారార్థబలి విషయములో చేసినట్లుగానే యాజకుడు ఆ గొఱ్ఱెపిల్లను చంపుతాడు. కాగా, రక్తము మాత్రము బలిపీఠపు కొమ్ములకు పూయడంగాని లేదా పరిశుద్ధ స్థలము లోనికి తేబడడం గాని జరగదు, కాని దహనబలిలో జరిగిన విధముగా బలిపీఠము ప్రక్కన ప్రోక్షింపబడుతుంది.

యెహోవాకు వ్యతిరేకముగా కాక పొరుగువానికి వ్యతిరేకముగా చేసిన అతిక్రమణ విషయములో కూడా బలి అవసరమైయుండినది. దౌర్జన్యముగా తీసికొనిన లేదా

వాడుకొనిన దాని విలువలో పరిహారముగా అయిదవ వంతును కలపాలి. ఇది కేవలము ఆ పొరుగువానితో సమస్యలను పరిష్కరించుటకు మాత్రమేగాక, అపరాధులకు అప్పు బాధను కలిగించడానికి కూడా ఇవ్వబడింది. యెహోవాకు కూడా చేయబడవలసిన అర్పణ పొట్టేలు, మరియు దాని మూల్యము యాజకునిచే నిర్ణయించబడుతుంది. ప్రామాణికము మాత్రము పరిశుద్ధ తులము, మరియు పొరుగువాని నష్టాన్ని యాజకుడు అంచనా వేసి కావాల్సిన పరిహారము మరియు దీనికి తోడు అయిదవ వంతు విలువను కూడా ఆ ప్రాయశ్చిత్తమునకు జతచేయాలి. మరియొకసారి, తమ శిక్షను మరియు ప్రాయశ్చిత్తమును నిర్ణయించుకొనవలసిన పూచీ అపరాధులపై లేదు కానీ యాజకుల మధ్యవర్తిత్వము ద్వారా దేవుని మరియు అపరాధము చేయబడిన పొరుగువానిని సంతృప్తిపరచుటకు ఏమి చేయాలో దేవుడే నిర్ణయించాడు.

అపరాధ పరిహారార్థబలికి మరియు పాపపరిహారార్థబలికి మధ్య మూడవ వ్యత్యాసమును కూడా చూడవచ్చు. పాప పరిహారార్థబలి అనేది ఎక్కువగా దేశము చేసిన పాపముల కొరకు చేయబడేది. అపరాధ పరిహారార్థబలి మాత్రము ఖండితముగా వ్యక్తులకు మాత్రమే. ఒప్పుకోలు మరియు బలులు అనేవి వ్యక్తిగతము మరియు ప్రాయశ్చిత్త దినమున అవి యాజకునిచే చేయబడునవి కావు. ఆరాధికుని జీవితములోని పాపమును మనఃపూర్వకంగా జ్ఞాపకము చేసికొనునట్లు మెట్టుకు ఇది సహాయపడుతుంది. పాప పరిహారార్థబలిలోని అతిక్రమణలలో చాలావరకు అతిక్రమణలు ఒక సత్యము ద్వారా ఒకరి విజ్ఞతకు తేబడేవి - అనుకోకుండా చేసిన పాపములు మరియు అజ్ఞానముతో చేసిన పాపములు. వీటిలో కొన్ని అపరాధ పరిహారార్థబలిలో ప్రతిబింబింపబడి యుండగా, ఈ అర్పణలోని అధిక భాగము యిష్టపూర్వకముగా చేసిన పాపములనే ఉద్ఘాటిస్తున్నట్లుగా ఉన్నది. కాబట్టి, పరిహారము అధికముగా ఉండినది.

*క్రీస్తు మరియు అపరాధ పరిహారార్థబలి.* ఈ బలికిని మానవులందరికీ పాప పరిహారార్థబలిగా అర్పించబడిన క్రీస్తు యాగమునకు కొన్ని స్పష్టమైన పోలికలు ఉన్నాయి. అయినప్పటికిన్నీ, ఆయన ఏకకాలములో పాప పరిహారార్థబలిగా మరియు అపరాధ (అతిక్రమణ) పరిహారార్థబలిగా ఉండుటకు కూడా కొన్ని సూక్ష్మమైన వ్యత్యాసములు కూడా ఉన్నాయి. యెషయా 53:10లో, ఈ పదాలతో బాధించబడుతున్న మెస్సీయను ఉద్దేశించి ప్రవక్త మాట్లాడాడు: “అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను ఆయన అతనికి వ్యాధి కలుగజేసెను. అతడు తన్నుతానే *అపరాధపరిహారార్థబలి*చేయగా” (వక్కాణం చేర్చబడెను). బహిర్గతముగా ప్రవక్త “మన అపరాధములను” గూర్చి మాట్లాడాడు (యెషయా 53:5) మరియు మెస్సీయ “అనేకుల పాపములను భరించుచు తిరుగుబాటు చేసినవారిని గూర్చి విజ్ఞాపనము చేసెను” (యెషయా 53:12) అని చెప్పాడు.

తన పరిచర్య ఆద్యంతము పౌలు ప్రభువుకు విరోధముగా తాను చేసిన పాపములను ఒప్పుకున్నాడు, కాని క్రీస్తుయేసునందు ఆయన కనుగొన్న కృపను బట్టి మరలా మరలా దేవునికి కృతజ్ఞతలు తెలిపాడు (1 తిమోతి 1:12-16 చూడండి). క్రీస్తు యొక్క బలి పౌలును క్రీస్తుకు ఋణస్థునిగా చేసింది, రక్షణా సందేశమును అందించుటకు “సిద్ధముగా” ఉన్నాడు (రోమా. 1:14-17). పౌలు “రక్షణ క్రియలు” చేయ ప్రయత్నించుటలేదు, కాని తనకు బదులుగా యేసు చేసిన గొప్ప బలియాగము తన

జీవితముపై నుండి విడిపింపబడిన పాపభారమును గుర్తించులాగున ఆయనను చేసింది (రోమా. 7 చూడండి).

పాపము నుండి మనకు వచ్చే రక్షణ ఇదేవిధమైన ఋణపడియున్న స్థితిని ప్రతిబింబించాలి. ప్రభువుకు ఋణస్థులుగా ఉండడం అంటే మన క్రియల ద్వారా ఆయనకు తిరిగి ఏమైనా చెల్లించాలి అనే అర్థములో కాదు, కానీ ఒక పాటలోని మాటలు సూచిస్తున్నట్టుగా, “ఆయన చెల్లించనవసరములేని అప్పును ఆయన చెల్లించాడు. నేను చెల్లించలేని అప్పును చెల్లించవలసి యున్నాను,”[21] ఇదే అర్థములో.

ఈ విధమైన బలిలో మరొక ప్రాముఖ్యమైన నియమము ఏదనగా ప్రభువు ఎల్లప్పుడూ ఒప్పుకోలును, అంటే బాప్తిస్మము ముందు తరువాత కూడా, కోరుకుంటున్నాడు. “ఒప్పుకోలు” (ὁμολογέω, *హోమోలోజియో*) అనే మాటకు “కలిసి ఒప్పుకోవడం” అని అర్థము. ఈ అర్థము పాత మరియు క్రొత్తనిబంధనలలో కూడా ఒకేవిధంగా ఉంది. లేవీయకాండములోని అపరాధ పరిహారార్థబలిలో, బలి అర్పించబడుటకు మునుపు తన పాపములను ఆరాధికుడు అర్పించాలి. మెట్టుకు, దేవునికి అప్పటికే తెలిసియున్న ఆ పాపము విషయములో ఏకీభవించాలి: తన ధర్మశాస్త్రము మీరబడింది, పాపము చేయబడింది, మరియు అపరాధము మోపబడింది. ఆ పాపములను బహిరంగముగా ఒప్పుకోవడం ద్వారా, తన ముందు క్షమాపణా మార్గము ఆరాధికునికి సుగమమైంది. క్రొత్తనిబంధనలో, బాప్తిస్మము చోటుచేసుకొనుటకు మునుపు, కడుగబడుట అనే ప్రక్రియ సరిగా జరుగుటకు గాను పశ్చాత్తాపము మరియు యేసు దేవుని కుమారుడు అని ఒప్పుకోవడం దేవునిచే అనివార్యము చేయబడ్డాయి. మనము పాపులమనియు తన కుమారుడైన క్రీస్తు ద్వారా కలిగే రక్షణ కావాల్సిన స్థితిలో ఉన్నామనియు దేవునితో ఏకీభవించాలి. ఒకసారి ఇది జరిగిన తరువాత, ఆయనలోనికి మనము బాప్తిస్మము పొందడం ద్వారా తన విమోచనాయుత రక్తములోనికి మనకు పొందు కలుగుతుంది. క్రైస్తవులముగా మారిన తరువాత, ప్రార్థనలో మన పాపములను దేవునికి ఒప్పుకొనుచు, తన క్షమాపణను కోరాలని చెప్పబడ్డాము. తన పత్రికలో యోహాను ఇదే విషయమును చెప్పాడు:

> మనము పాపములేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపము చేయలేదని చెప్పుకొనినయెడల, ఆయనను అబద్ధికునిగా చేయువార మగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు (1 యోహాను 1:8-10).

ప్రతిదినము కూడా మన మనస్సులోనికి కొన్ని కొన్ని విషయాలను చొచ్చుటకు అపవాది ఎప్పుడు మనలను తరుముతూనే ఉన్నాడు. దేవునితో మన పాపములను ఒప్పుకోవడం వలన ఆయనకు దగ్గరగా మనలను ఉంచుతుంది మరియు తన దృష్టిలో అపరాధము మరియు అతిక్రమణగా ఏదైతే పరిగణించబడుతుందో దానిపట్ల అవగాహన కలుగునట్లు చేస్తుంది. ఆ దృక్పథమును మనమెన్నడైనా మరచిపోతే, మన ఆత్మీయ

సున్నితత్వము మరియు జ్ఞానములోని అధిక భాగమును కోల్పోతాము.

*ముగింపు.* లేవీయకాండములో విధిగా ఇవ్వబడిన అపరాధ పరిహారార్థబలిని (అలాగే ఇతర అర్పణలను) పరిశీలించడం వలన దేవుని ప్రేమను మరియు తన కుమారుని బలియాగమును లోతుగా అభినందించులాగున చేస్తుంది. సిలువపై, యేసు మన అపరాధ పరిహారార్థబలిగా అయ్యాడు, మనము చేసిన అతిక్రమణల శిక్షను ఆయన భరించాడు. మన అప్పును ఆయన కట్టాడు, కాబట్టి ఇప్పుడు మనము ఆయనను సేవింపబద్ధులమైయున్నాము. Max Tarbet

---

సూచనలు

[1]"గొఱ్ఱెపిల్లను అర్పించలేనివాడు" అనే మాటను అక్షరాలా "గొఱ్ఱెపిల్లను అందుకొనువరకు తన చేతులు చాపలేనివాడు" అని అనువదించవచ్చు. [2]ఒకటికాక, రెండు గువ్వలను ఎందుకు కోరాడు అనేది ఇక్కడ వివరించబడలేదు. R. K. Harrison పరిశీలనలో, "కొందరు వ్యాఖ్యాతలు . . . యేమని [సూచిస్తున్నారు] అంటే, పక్షిలోని క్రొవ్వును మరియు మాంసమును సరిగా విభజించడం అనేది సాధ్యము కాకపోవడం వలన, పాప పరిహారార్థబలిలో యాజకునికి రావలసిన మాంసపు భాగమును తనకు దక్కకుండా చేయబడే వీలున్నందున (*చూడండి* లేవీ. 6:26), పాప పరిహారార్థబలిని పూర్తిచేయుటకు ఒక పక్షి పూర్తిగా దహించివేయబడుతుంది మరియు వేరొకటి తన సొంత వినియోగము కొరకు యాజకునికి ఇవ్వబడుతుంది" అని చెప్తారు. అయినప్పటికీ, రెండు పక్షులు కూడా బలిపీఠముపైనే దహించివేయబడాలి అని వాదిస్తూ, Harrison ఈ వాదనను తిరస్కరించాడు. (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 70.) [3]అట్టి వ్యక్తి ఈ వాక్యభాగములో రెండు గువ్వలను అర్పించుటకు "వనరులు చాలా చాలనివిగా" (అక్షరాలా, "చేయి దూరముగా చాచలేని వ్యక్తి" అని అర్థము) ఉన్న వ్యక్తిగా చెప్పబడ్డాడు. [4]Harrison, 70. [5]మోషేకు ధర్మశాస్త్రమును ఇచ్చుటకు మునుపే యోబును గూర్చిన కథనము ఉన్నట్లుగా ఇది భావిస్తుంది. [6]Ludwig Koehler and Walter Baumgartner, *The Hebrew and Aramaic Lexicon of the Old Testament*, study ed., trans. and ed. M. E. J. Richardson (Boston: Brill, 2001), 1:96. [7]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1977), 79. [8]Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 106. [9]Richard E. Averbeck, "Sacrifices and Offerings," in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 721. [10]Jacob Milgrom, "The Book of Leviticus," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon (Nashville: Abingdon Press, 1971), 71.

[11]Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2004), 133-34. Averback ఈ విశదమును చర్చించాడు కాని 5:17-19 వచనములు "తరువాత కాలములో తెలియబడిన ఒక తెలియబడని అతిక్రమణ"ను సూచిస్తుంది అంటే అంతటి నమ్మశక్యముగా లేదు అని చెప్పాడు (Averbeck, 721). [12]Jacob Milgrom, *Leviticus 1-16*, The Anchor Bible (New York: Doubleday, 1991), 50. [13]R. K. Harrison, *Introduction to the Old Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 600. [14]John H. Walton, *Chronological and Background Charts of the Old Testament*, rev. and exp. (Grand Rapids, Mich.:

Zondervan Publishing House, 1994), 22. [15]Bill T. Arnold and Bryan T. Beyer, *Encountering the Old Testament* (Grand Rapids, Mich.: Baker Books, 1999), 120. [16]లేవీయకాండము 5:7 మునుపటి వచనములో ఇదేవిధమైన అర్పణను "పాప పరిహారార్థబలిగా" అభివర్ణించిన తరువాత "అపరాధ పరిహారార్థబలి"ని గూర్చి కూడా మాట్లాడుతుంది. [17]Arnold and Beyer, 120. [18]R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 552-53. [19]S. H. Kellogg, *The Book of Leviticus*, 3rd ed. (n.p.: A. C. Armstrong and Son, 1899; reprint, Minneapolis: Klock & Klock Christian Publishers, 1978), 161. [20]Ibid., 168.

[21]"He Paid a Debt," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).